ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది : 13.05.2024 సమయం : 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్ సభ ఎన్నికల నాల్గవ దశలో భాగంగా తొమ్మిది రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలోని 96 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో ఈరోజు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.
2. లోక్ సభ ఎన్నికలలో మిగిలిన మూడు విడతల ఎన్నికలకు వివిధ ప్రాంతాలలో ప్రచారం ఊపందుకుంది.
3. మహారాష్ట్రలో గడ్చిరౌలి జిల్లాలో ఈరోజు భద్రతా దళాలు, నక్సలైట్ల మధ్య జరిగిన ఎన్ కౌంటర్ లో ఇద్దరు మహిళలతో సహా, ముగ్గురు నక్సలైట్లు మరణించారు.
4. CBSE ఈరోజు 12వ తరగతి ఫలితాలను ప్రకటించింది. ఈ పరీక్షల్లో 87.98 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని సిబిఎస్ఈ బోర్డు ఒక ప్రకటనలో తెలిపింది.

FOURTH PHASE ELECTION (1800 HRS)

లోక్ సభ ఎన్నికల నాల్గవ దశలో భాగంగా తొమ్మిది రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలోని 96 పార్లమెంటరీ నియోజకవర్గాలకు ఈరోజు జరిగిన ఎన్నికల్లో సాయంత్రం 5 గంటల వరకు 62 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. ఈ నియోజకవర్గాల్లో ఆంధ్రప్రదేశ్ లో 25 స్థానాలు, తెలంగాణాలో 17, ఉత్తరప్రదేశ్ లో 13, మహారాష్ట్రలో 11, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ లలో ఎనిమిదేసి స్థానాలు, బీహార్ లో 5, జార్ఖండ్, ఒడిషాల్లో నాలుగేసి స్థానాలు, కేంద్రపాలిత ప్రాంతం జమ్మూ కాశ్మీర్ లో ఒక స్థానం వున్నాయి. ఈ నాలుగో దశలో మొత్తం ఒక వెయ్యి 717 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. బిజెపి నాయకులు గిరిరాజ్ సింగ్, అర్జున్ ముండా, జి.కిషన్ రెడ్డి, అజయ్ మిశ్రా, జె.డి.యు నుంచి రాజీవ్ రంజన్ సింగ్, సమాజ్ వాదీ పార్టీ నుంచి అఖిలేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు అధీర్ రంజన్ చౌదరి, మహువా మొయిత్రా, తృణముల్ కాంగ్రెస్ నుంచి శత్రుఘున్ సిన్హా, ఏ.ఐ.ఎమ్.ఐ.ఎమ్ నుంచి అసదుద్దీన్ ఓవైసీల రాజకీయ భవితవ్యం తేలనుంది. ఈ విడతలో ఒక లక్షా 92 వేల పోలింగ్ కేంద్రాల్లో 19 లక్షల మందికి పైగా పోలింగ్ అధికారులను నియోగించారు. దాదాపు 18 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కు కలిగి వున్నారు. ఇంతవరకు 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 283 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో పోలింగ్ స్వేచ్ఛగా, సజావుగా నిర్వహించారు. ఈరోజు నాల్గవ దఫా ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లోని 175 అసెంబ్లీ స్థానాలకు, ఒడిషాలోని 28 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ సజావుగా నిర్వహించారు.

ఎన్.ఎస్.డి.

AP-POLLING

ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యర్థి పార్టీల మధ్య చెదురుమదురు ఘర్షణల మినహా మొత్తం 25 లోక్ సభ స్థానాల్లో, 175 అసెంబ్లీ స్థానాల్లో పోలింగ్ గట్టి భద్రతా ఏర్పాట్ల మధ్య ముగిసింది. కాగా, 68 శాతం పోలింగ్ నమోదైంది. ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి పులివెందులలో, తెలుగు దేశం పార్టీ

అధినేత చంద్రబాబునాయుడు ఉండవల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మంగళగిరిలో ఓటు వేశారు. రాష్ట్రంలో అక్కడక్కడా హింసాత్మక సంఘటనల మధ్య పోలింగ్ ముగిసింది. కొన్నిచోట్ల వై.ఎస్.ఆర్.సిపి, టి.డిపి మద్దతుదారుల మధ్య ఘర్షణలు జరిగాయి. వామపక్ష తీవ్రవాద ప్రభావిత సెగ్మెంట్లైన అరకు, పాడేరు, రంపచోడవరంలలో పోలింగ్ ఈ సాయంత్రం 4 గంటలకే ముగియగా, పాలకొండ, కురుపాం, సాలూరులో సాయంత్రం 5 గంటలకు ముగిసింది.

DESK

LEAD POLLING

తెలంగాణ లోక్ సభ ఎన్నికల పోలింగ్ చెదురుమదురు సంఘటనల మినహా ప్రశాంతంగా ముగిసింది. వామపక్ష తీవ్రవాద ప్రభావిత ఐదు పార్లమెంటరీ నియోజకవర్గాల్లోని 13 అసెంబ్లీ సెగ్మెంట్ లలో పోలింగ్ ఈ సాయంత్రం 4 గంటలకు ముగియగా, మిగిలిన నియోజకవర్గాల్లో సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసింది. అయితే 6 గంటలకు ఓటు వేసేందుకు క్యూలో వున్న వారికి మాత్రం అవకాశం కల్పిస్తారు. అయితే ఎన్నో ఓటర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ కూడా ఈసారి హైదరాబాద్ లో పోలింగ్ శాతం తక్కువుగా వుంది. అనేక జిల్లాల్లో ఈ ఉదయం వర్షపు జల్లుల మధ్య పోలింగ్ ప్రారంభమైంది. రాత్రంతా వర్షం కారణంగా విద్యుత్ సరఫరా లోపించడంతో కొన్నిచోట్ల పోలింగ్ స్టేషన్లలో విద్యుత్ కు అంతరాయం కలిగింది. మరికొన్ని చోట్ల పోలింగ్ ప్రారంభంలో ఈ.వి.ఎమ్ లు మొరాయించాయి.

DESK

ODISHA POLLING UDATED

ఒడిషాలో నాలుగు లోక్ సభ స్థానాలు, 28 శాసన సభ స్థానాలకు ఈరోజు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మధ్యాహ్నం దాటిన తరువాత ఓటర్ల క్యూ లైన్లు పోలింగ్ బూత్ ల వద్ద భారీగా పెరిగాయని ఎనికల అధికారులు తెలిపారు. బర్హంపూర్, కోరాపూట్, నబరంగ్ పూర్, కలహండి నియోజకవర్గాలతో పాటు, 28 శాసనసభ సెగ్మెంట్లలో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. కొన్నిచోట్ల ఈవిఎమ్ లు మొరాయించడంతో పోలింగ్ కాస్తా ఆలస్యమైంది. వెంటనే ఈ.వి.ఎమ్ లను సరిచేయడంతో పోలింగ్ ఊపందుకుంది. నాలుగు పార్లమెంట్, శాసనసభ స్థానాల్లో బిజెపి, బిజెడి, కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య గట్టి పోటీ నెలకొంది. వీరిలో బెర్హంపూర్ నుంచి బిజెపికి చెందిన ప్రదీప్ పాణిగ్రాహి, బిజెడికి చెందిన బృహుబక్సి పాత్రో, కోరాపుట్ నుంచి కాంగ్రెస్ కు చెందిన సప్తగిరి ఉల్కా, నబరంగ్ పూర్ నుంచి బిజెడికి చెందిన ప్రదీప్ మాఝీ వుండగా, శాసనసభ ఎన్నికల్లో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శరత్ పట్నాయక్, కేంద్ర మాజీ మంత్రి భక్త చరణ్ దాస్, తారాప్రసాద్, బహినిపాటి, కాంగ్రెస్ కు చెందిన బిజయ్ పట్నాయక్, బిజెడికి చెందిన జగన్నాధ్ సరక, దిబ్య శంకర్ మిశ్రా, రాజేంద్ర ధోలాకియా, బిజెపికి చెందిన ప్రదీప్తా నాయక్ ఎన్నికల భవితవ్యం తేలనుంది.

ఎన్.ఎస్.డి.

REV POLL CAMPAIGNING

లోక్ సభ ఎన్నికల మిగిలిన మూడు విడతల ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. సీనియర్ రాజకీయ నాయకులు తమ తమ పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారంలో భాగంగా బహిరంగ సభలు, రోడ్ షోలు, కూడలి సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రధానమంత్రి, బిజెపి సీనియర్ నాయకులు నరేంద్రమోది ఈరోజు సాయంత్రం ఉత్తరప్రదేశ్ లోని వారణాసిలో భారీ రోడ్ షో నిర్వహించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాధ్ మోది వెంట ప్రచారంలో

పాల్గొన్నారు. ప్రధానమంత్రి మోది వారణాసి లోక్ సభ స్థానం నుంచి సిట్టింగ్ ఎం.పీగా, పార్టీ అభ్యర్థిగా వున్నారు. ఆయన రేపు ఈ నియోజకవర్గం నుంచి తమ నామినేషన్ దాఖలు చేస్తారు. వారణాసిలో ఆరు కిలోమీటర్ల పొడవున సాగిన రోడ్ షో కోసం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున జన సమీకరణ చేశారు. అంతకుముందు ఆయన పండిత్ మదన్ మోహన్ మాలవ్యా విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ ఉదయం మోది బీహార్ లోని హాజీపూర్, ముజఫర్ పూర్, సరన్ లలో ర్యాలీలు నిర్వహించారు. దేశాభివృద్ధి కోసం ప్రజలంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్నప్తి చేశారు. ఎన్.డి.ఏ ప్రభుత్వ హయాంలో భారత ఆర్థికాభివృద్ధి జరిగిందని, ఎక్కువమందికి ఉపాధి అవకాశాలు లభించాయని చెప్పారు. ఆర్.జె.డి., కాంగ్రెస్ లు రాజకీయాల్లో అవినీతిని పెద్ద ఆయుధాలుగా ఉపయోగిస్తున్నాయని మోది ఆరోపించారు. ఈ పార్టీలు రెండూ తమ తదుపరి తరాలకు ఆస్తులు కూడబెట్టడంలో బిజీగా వున్నందున, సామాన్య ప్రజల సంక్షేమాన్ని ఏనాడూ పట్టించుకోలేదని కూడా ఆరోపించారు. ఇదిలా ఉండగా, ఉత్తరప్రదేశ్ లోని రాయ్ బరేలిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధి ఒక బహిరంగ సభలో ప్రసంగించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి కూటమి గనుక కేంద్రంలో అధికారంలో వస్తే, మొదటిగా పేద రైతుల రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. కాగా, కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా అమీథిలో ఒక బహిరంగ సభలో ప్రసంగించారు. ఇదిలా ఉండగా, బిజెపి సీనియర్ నాయకుడు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మహారాష్ట్రలోని ధులే, పాల్ ఘూర్ జిల్లాల్లో ర్యాలీలు నిర్వహించారు.

ఎన్.ఎస్.డి.

ANNOUNCEMENT

ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగం ఈ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు తెలంగాణ పోలింగ్ పై ప్రత్యక్ష చర్చా కార్యక్రమం ప్రసారం చేస్తుంది. ఇందులో పాత్రికేయులు, రాజకీయ విశ్లేషకులు పాల్గొంటారు.

DESK

MAHA. -NAXALITES KILLED

మహారాష్ట్రలో గడ్చిరౌలి జిల్లాలో ఈరోజు భద్రతా దళాలు, నక్సలైట్ల మధ్య జరిగిన ఎన్ కౌంటర్ లో ఇద్దరు మహిళలతో సహా, ముగ్గురు నక్సలైట్లు మరణించారు. విధ్వంసక చర్యలకు పాల్పడే ఉద్దేశ్యంతో పెరిమిలి దళం నక్సలైట్లు - భమ్రాఘడ్ తాలూకా, కాట్రంగ్ గట్టా గ్రామం సమీపంలోని అడవుల్లో సంచరిస్తున్నారన్న నిఘా బృందాల సమాచారం మేరకు అదనపు పోలీస్ సూపరిండింటెంట్ యతీష్ దేశ్ ముఖ్ నాయకత్వంలో రెండు నక్సలైట్ వ్యతిరేక చర్యల బృందాలను పంపించినట్టు పోలీస్ సూపరింటెండెంట్ నీలోత్పల్ తెలిపారు.

ఎన్.ఎస్.డి.

CBSE

CBSE ఈరోజు 12వ తరగతి ఫలితాలను ప్రకటించింది. ఈ పరీక్షల్లో 87.98 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని సిబిఎస్ఈ బోర్డు ఒక ప్రకటనలో తెలిపింది. గతేడాది కంటే ఈసారి ఉత్తీర్ణత శాతం 0.65 శాతం పెరిగిందని పేర్కొంది. 24 వేల మంది అభ్యర్థులు 95 శాతానికి పైగా స్కోరు సాధించగా, లక్షా 16 వేల మంది విద్యార్థులు 90 శాతానికి పైగా మార్కులు సాధించారు. బాలుర కంటే బాలికలు 6.40 శాతం మేర ప్రతిభ కనబరిచారు.

NSD

**FOURTH PHASE ELECTION (1800 HRS)**

**Overall more than 62 percent** voter turn out has been recorded in the fourth phase of Lok Sabha polls till **5 PM.** Ninety six Parliamentary Constituencies spread over nine States and one Union Territory are being covered in the fourth phase. These include, 25 seats in Andhra Pradesh, 17 in Telangana, 13 in Uttar Pradesh, 11 in Maharashtra, eight seats each in Madhya Pradesh and West Bengal, 5 in Bihar, four seats each in Jharkhand and Odisha along with one seat of Union Territory of Jammu and Kashmir.

A total of one thousand 717 candidates are in the fray for the fourth phase.

Some of the prominent candidates whose political fate is being sealed in the EVMs today include BJP leaders Giriraj Singh, Arjun Munda, G Kishan Reddy, Ajay Kumar Mishra and JDU's Rajiv Ranjan Singh, Akhilesh Yadav of Samajwadi party, Congress leader Adhir Ranjan Chowdhury, Mahua Moitra and Shatrughan Sinha of Trinamool Congress, and Asaduddin Owaisi of AIMIM.

Over 19 lakh Polling officials have been deployed across one lakh 92 thousand polling stations. Nearly 18 crore voters are eligible to exercise their franchise in this phase.

The Election Commission has made all arrangements for the smooth conduct of polling. Facilities like water, sheds, ramps, volunteers and wheelchairs are available at the polling stations.

So far in the last three phases, polling has concluded smoothly in 283 Parliamentary Constituencies and 20 States and Union Territories.

Besides, the voting was also held today for Assembly Elections in Andhra Pradesh for 175 seats and first phase of Assembly Polls for 28 seats of Odisha.

**AP-POLLING :**

In Andhra Pradesh, Polling to 25 Lok Sabha and 175 Assembly seats was completed amidst of stray incidents like clashes between rival parties. 68 percentage polling was recorded at 5 pm. Chief Minister Jagan Mohan Reddy cast his vote at Pulivendula, while TDP Chief Chandra Babu Naidu cast his vote at Undavalli. The Jana Sena Chief Pawan Kalyan cast his vote at Mangalagiri. Polling was marred by sporadic incidents of violence in the state. There were clashes between supporters of the YSR CP and the TDP in few places. Polling was concluded at 4 pm in left wing extremists affected segments of Araku, Paderu and Rampachodavaram, while in three other LWE segments of Palakonda, Kurupam and Salur was concluded at 5 pm.

**LEAD POLLING:**

Polling for the Lok Sabha elections in Telangana ended peacefully barring stay incidents. Polling in Thirteen Assembly Segments of the Five Parliamentary Constituencies dominated by Left Wing Extremism ended at 4 pm. In the rest of the constituencies polling **ended at 6 pm** ( Urdu – polling will end in a short while). However those who were in queues at the end of the polling were given the opportunity to vote. 61.16 percentage of polling was recorded till 5 pm. It is to

be noted that this time too, the polling percentage in Hyderabad was low despite of several awareness programmes to increase the polling percentage. Polling began in several districts amidst light showers in the morning. In some places polling conducted without light because of power supply disruption due to overnight rains. EVMs mal-functioned at some places at the beginning of polling, however engineers corrected them in a timely manner.

**ODISHA POLLING UDATED**

In Odisha, polling in four Lok Sabha and 28 Assembly constituencies coming under these seats is going on peacefully today. Election officials reported a total voter turnout of 39.30 percent till 1 this afternoon. Long queues are being seen outside most of the polling booths where voting is progressing peacefully. Polling began at 7 this morning in Berhampur, Koraput, Nabarangpur and Kalahandi parliamentary constituencies, alongside 28 Assembly segments within their jurisdiction. Technical glitches in EVMs in a few polling booths were reported which delayed the polling.

The same were rectified soon. About 62 lakh 87 thousand eligible voters are expected to cast their vote for both Lok Sabha and Assemblyelections in the state. The fate of several heavyweights of the BJP, BJD and Congress will be decided in these four parliamentary seats and also assembly seats. The prominent candidates who are trying their luck in today's Lok Sabha polls are Pradeep Panigrahy of BJP and BJD's Bhrugu Baxi Patro from Berhampur, Saptagiri Ulaka of Congress from Koraput and Pradeep Majhi of BJD from Nabarangpur, while in the Assembly elections the fate of state Congress president Sarat Pattanayak, former Union Minister Bhakta Charan Das, Taraprasad Bahinipati and Bijay Patnaik of Congress, Jagannath Saraka, Dibya Shankar Mishra and Rajendra Dholkia of BJD and Pradipta Naik of BJP will be decided.

**REV POLL CAMPAIGNING-1800 HRS**

Campaigning is in full swing for the remaining three phases of Lok Sabha elections. Senior political leaders are crisscrossing the states to hold public meetings and road shows to garner support for their parties.

Prime Minister and senior BJP leader Narendra Modi held a mega roadshow at Varanasi in Uttar Pradesh this evening. Mr Modi was accompanied by Uttar Pradesh Chief Minister Yogi Adityanath. Prime Minister Modi is the sitting Member of Parliament and candidate from Varanasi Lok Sabha seat. He will be filing his nomination papers from the constituency tomorrow. People were gathered in huge numbers in Varanasi to take part in the six-kilometre-long roadshow. He also paid tribute to Pandit Madan Mohan Malaviya's statue in the holy city.

Earlier in the day Prime Minister Modi addressed rallies at Hajipur, Muzaffarpur and Saran in Bihar. He called upon the people of the state to cast their vote for the development of the country. He said, under NDA government, Indian economy is growing and more employment opportunities are being created. He accused RJD and Congress of making appeasement biggest weapon in politics. He also alleged that the two parties will never work for welfare of people as they are busy in amassing wealth

for their next generation.

Mr Modi visited Takhat Sri Harimandir Ji Patna Sahib in Patna City this morning.

Senior Congress leader Rahul Gandhi addressed a public meeting at RaeBareli in Uttar Pradesh. He promised that if Congress-I.N.D.I.A bloc comes to power at the Centre, then its first job will be to waive off loans of poor farmers.

**S/B RAHUL**

Congress leader Priyanka Gandhi Vadra held a public meeting at Amethi in the state.

Senior BJP leader Amit Shah held rallies at **Dhule and Palghar** districts of Maharashtra. He highlighted various welfare schemes of the government for tribal communities. Mr Shah said India will become the third largest economy if the Narendra Modi led NDA government is voted back to power. He said, during the 10 year rule of Congress, Indian economy stood at the 11th position. He said, the NDA government brought the country to the fifth position.

**MAHA. -NAXALITES KILLED**

Three Naxalites, including two females, were killed in an encounter with security forces in Gadchiroli district of Maharashtra today.

Superintendent of Police Nilotpal said an intelligence input was received that some members of the Perimili Dalam were camping in the forest near Katrangatta village in Bhamragarh taluka with an aim to carry out subversive activities during their ongoing Tactical Counter Offensive Campaign (TCOC) period. Accordingly, he dispatched two units of C-60 jawans under Special Mission Additional Superintendent of Police Yatish Deshmukh to carry out anti-Naxal operations. While the police were conducting a search operation in the area, the Naxalites fired indiscriminately at them, C-60 jawans also retaliated heavily.

After the firing stopped, the police inspected the spot and found dead bodies of one male and two female Naxalites. One of them was identified as Vasu, in-charge and commander of the Perimili Dalam. Superintendent of Police Nilotpal said that the identity of the other two female naxalites has not been determined yet.

Meanwhile, three automatic weapons, one AK 47 rifle, 1 carbine and 1 INSAS rifle, Naxal literature and items were recovered from the spot.

Superintendent of Police Nilotpal informed that the anti-Naxal campaign has been intensified in the area.

**C B S E :**

The Central Board of Secondary Education (CBSE) today declared the results of Class 10th and 12th board examinations in which girls have outshined boys. CBSE said, 87.98 per cent of students have passed 12th board exams. The passing percentage is 0.65 per cent higher than the last year. Over 24 thousand candidates have scored above 95 per cent and over one lakh sixteen thousand

students got above 90 per cent in this examination. In 10th board examination, overall passing percentage is 93.60. The passing percentage of girls is 94.75 while for boys, it is 92.71. The results can be accessed at websites including www.cbseresults.nic.in, www.cbse.gov.in as well as digilocker and Umang apps.